# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 11-12-2024 సంపుటి : 06 సంచిక : 70 పేజీలు : 8 వెల : రూ 3-00


## ఆ పన్ను తీసేశాం.. మంత్రి నారాయణ కీలక నిర్ణయం

గుంటూరు జిల్లా: వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను వదిలేసిందని మంత్రి నారాయణ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 2014 నుంచి 2019 మధ్య చాలా స్టడీ చేసిన తర్వాత వేస్ట్‌తో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఏడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ నుంచి చెత్తను ఈ ప్లాంట్‌కు తరలిస్తున్నారని తెలిపారు. ఇవాళ(మంగళవారం) జీఎంసీ పరిధిలోని జిందాల్ ప్రాజెక్టును మంత్రి నారాయణ పరిశీలించారు. మంత్రి నారాయణతో పాటు ప్రాజెక్టును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాబి పరిశీలించారు. మంత్రి నారాయణకు జిందాల్ పవర్ ప్లాంట్ పనులను అధికారులు వివరించారు.ప్లాంట్ నిర్వహణ, ఇతర వివరాలు అడిగి మంత్రి నారాయణ తెలుసుకున్నారు.







## అమరావతిలో పనులకు గ్రీన్‌సిగ్నల్..


### ఏపీ సర్కార్ కీలక ఉత్తర్వులు

విజయవాడ, డిసెంబర్ 10, ఏపీ రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోద ముద్ర వేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.



రాజధాని పరిధిలో చేపట్టనున్న ఈ 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు .ప్రపంచ వ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులను చేపట్టనున్నారు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తి చేయడానికి కావాల్సిన నిధుల విడుదల కూడా ఆమోదం తెలిపింది. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ నిధుల్ని వెచ్చించాలని కూడా నిర్ణయించిన సంగతి తెలిసిందే.

# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం..



### ఉభయసభలు నేటికి వాయిదా
### విపక్షాల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం
### రాజ్యసభలో ఛైర్మన్‌పై ఇండియా కూటమి అవిశ్వాసం

న్యూఢిల్లీ: రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఎగువ సభలో చైర్మన్ వ్యవహరిస్తున్న తీరు ఏకపక్షంగా ఉంటోందని ఎంపీలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి.రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. అయితే సభ ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే

లోక్‌సభ రాజ్యసభ వాయిదా పడ్డాయి. అదానీ వ్యవహారంపై ప్రతిపక్ష ఎంపీల ఆందోళనతో ఉభయ సభలు మధ్యాహ్నం 12 వరకు వాయిదా పడ్డాయి.మరోవైపు సమావేశాల ప్రాంభానికి ముందు కాంగ్రెస్ ఎంపీలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపులు..

### నిందితుడిని అరెస్టు చేసిన విజయవాడ పోలీసులు

విజయవాడ, డిసెంబర్ 10, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపుల కేసులో పోలీసులు పురోగతి సాధించారు. పేషీకి బెదిరింపు కాల్స్, సందేశాలు పంపించిన వ్యక్తిని నూక మల్లికార్జునరావుగా విజయవాడ పోలీసులు గుర్తించారు. నిందితుడిని



అదుపులోకి తీసుకుని పోలీసులు రహస్యంగా విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలో మల్లికార్జునరావు మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు గుర్తించారు. మద్యం మత్తులోనే అతను బెదిరింపు కాల్స్‌కు పూనుకున్నట్లుగా సమాచారం. గతంలో సైతం వైజాగ్‌లో మల్లికార్జున రావుపై పోలీసులు కేసు నమోదైనట్లు తెలుస్తోంది.డిప్యూటీ సీఎం పేషీకి ఇటీవల రెండుసార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. బెదిరింపు కాల్స్, సందేశాల గురించి పేషీలోని సిబ్బంది పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పవన్ కల్యాణ్ ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. ఘటనపై రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పేషీకి 95055 05556 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చినట్లు గుర్తించిన పోలీసులు.. ఆ నంబర్ ఎవరిది అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన మల్లికార్జున రావుగా గుర్తించారు. వెంటనే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే వైజాగ్‌లో ఇప్పటికే మల్లికార్జున్‌పై కేసు నమోదైనట్లుగా గుర్తించారు.

## హోంమంత్రి అనితకు ఏపీ హైకోర్టులో ఊరట.. ఎందుకంటే..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట లభించింది. అనితపై 2018లో నమోదైన చెక్ బౌన్స్ కేసును హైకోర్టు కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. తన వద్ద తీసుకున్న రూ.70 లక్షల అప్పు చెల్లించేందుకు అనిత ఇచ్చిన చెక్ చెల్లలేదని పిటిషన్ దారుడు వేగి శ్రీనివాసరావు కేసు పెట్టారు. దీనిపై విశాఖపట్నం కోర్టులో విచారణ జరగగా.. అనంతరం ఆ కేసు కాస్త ఏపీ హైకోర్టుకు చేరింది. అయితే తాజాగా హోంమంత్రి అనిత, ఫిర్యాదుదారుడు శ్రీనివాసరావు రాజీ కుదుర్చుకున్నారు. కేసు విచారణలో భాగంగా ఇవాళ (మంగళవారం) దృశ్య మాధ్యమం ద్వారా హోంమంత్రి, ఫిర్యాదు దారుడు ధర్మాసనం ఎదుట హాజరయ్యారు. ఈ మేరకు తాము రాజీ కుదుర్చుకున్న విషయాన్ని కోర్టుకు నివేదించారు. వివరాలు నమోదు చేసుకున్న హైకోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరిం చింది.కాగా, తనపై నమోదైన చెక్‌బౌన్స్ కేసు విషయంలో హైకోర్టును హోంమంత్రి వంగలపూడి అనిత ఆశ్రయించారు. ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరిందని, ఈ మేరకు తనపై విశాఖ 7వ స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో నమోదైన కేసును కొట్టేయాలంటూ హైకోర్టును ఆమె కోరారు. దీనికి సంబంధించిన విచారణ ఈనెల 3న జరిగింది. అయితే ఇరుపక్షాలు ఏ విధంగా రాజీ కుదుర్చుకున్నారో చెప్పకపోవడాన్ని




ఆక్షేపించింది హైకోర్టు. అలాగే పిటిషనర్ శ్రీనివాసరావుతో ధర్మాసనం నేరుగా మాట్లాడింది. ఎంత మె?త్తానికి రాజీ కుదుర్చుకున్నారని ప్రశ్నించింది. అనితపై తప్పుడు కేసు పెట్టారంటూ కింది కోర్టులో వచ్చిన అభియోగాలపైనా ఆరా తీసింది.అయితే తాను తప్పుడు కేసు పెట్టలేదని శ్రీనివాసరావు కోర్టుకు చెప్పారు. నగదు కోసం తిరగలేకే రాజీ చేసుకున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. హోంమంత్రి అనిత తరఫు న్యాయవాది సైతం ఇద్దరూ రాజీ కుదుర్చుకున్నట్లు హైకోర్టుకు తెలిపారు. అయితే దానికి రాజీకి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక అందించాలని అనితను న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు కేసు విచారణను డిసెంబర్ 10కి వాయిదా వేసింది. కాగా, ఇవాళ జరిగిన విచారణలో అనిత ఇచ్చిన నివేదికపై సంతృప్తి చెందిన ధర్మాసనం విశాఖ కోర్టులోని కేసును కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది.




# సంపాదకీయం

బుధవారం 11-12-2024

## రూట్ మారిన పాలిటిక్స్....

డిటిజల్ యుగంలో ఆన్ లైన్ మోడ్ సౌలభ్యంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాజకీయాలు సైతం ఆన్ లైన్ అంటే సోషల్ మీడియా బాట పడుతున్నాయి. ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టేందుకు రాజకీయ పార్టీల సోషల్ మీడియాను ఒక అస్త్రంలా వాడుతున్నాయి. ఒకప్పుడు రాజకీయాలంటే మైకుల ముందు గంటల కొద్దీ వాదనలు, టీవీ డిబెట్లు. ఇప్పుడు పాలిటిక్స్ మోడ్ మార్చాయి. డిజిటల్ యుగంలో పాలిటిక్స్ సోషల్ మీడియా మార్గాన్ని ఎంచుకున్నాయి. సాంకేతికత అభివృద్ధితో సార్మ్ ఫోన్ నేటి ప్రపంచాన్ని రూల్ చేస్తుంది. ఏది కావాలన్న క్షణాల్లో మన ముందుకు తెస్తుంది. సార్మ్ ఫోన్ల వాడకం పెరగడం, సోషల్ మీడియా విస్తరణతో పాలిటిక్స్ రూటు మార్చాయి. సోషల్ మీడియా రాజకీయాలకు తెరలేపాయి. ఇందుకు ప్రత్యేకంగా సోషల్ మీడియా కార్యకర్తలను సిద్ధం చేసుకుంటున్నాయి. తమ మద్దతుదారులతో సోషల్ మీడియా బృందాలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా క్షణాల్లో ప్రజలకు తెలిసేలా చేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, జనసేన...ఇప్పటికే సోషల్ మీడియాలో బలంగా ఉన్నాయి. విషయం ఏదైనా క్షణాల్లో వైరల్ చేయగల ప్రత్యేకగా ఈ పార్టీలకు, వీరి మద్దతుదారులకు ఉంది. గ్రామాల నుంచి దేశ రాజధాని వరకు పార్టీ పరంగా జరిగే కార్యక్రమాల నుంచి అధికార పార్టీలను ఇరకాటంలో నెట్టే సమాచారం వరకు క్షణాల్లో వైరల్ చేస్తుంటాయి. తాము ఎంచుకున్న అంశాన్ని దేశవ్యాప్తంగా ట్రేడింగ్ లోకి తీసుకువస్తుంటాయి. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే ఇటీవల జరిగిన తెలుగు రాష్ట్రాల ఎన్నికలు, ఆ తర్వాత పరిస్థితులు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించిందనే చెప్పాలి. విషయం ఏదైనా తమకు అనుకూలంగా మార్చుకుని క్షణాల్లో పోస్టులను వైరల్ చేస్తూ... ప్రజలను మభ్యపెట్టడంలో సోషల్ మీడియాకు ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సోషల్ మీడియా పాలిటిక్స్ జోరుగా సాగించాయి. అయితే ఈ విషయంలో కాస్త వెనుక బడిన బీఆర్ఎస్... ఎన్నికల్లో పరాజయాన్ని చూసింది. కాంగ్రెస్ హామీలు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకతను సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికి చేర్చి హస్తం పార్టీ విజయం సాధించింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఇదే ఫార్మ్యూలను వాడుతోంది. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుంచి అదే సోషల్ మీడియాతో.... కాంగ్రెస్ ను ముప్పుతిప్పలు పెడుతోంది బీఆర్ఎస్. చిన్నపాటి నిరసన నుంచి అరెస్టులు, ఆందోళన, అధికార కాంగ్రెస్ చర్యలు, ప్రభుత్వ నిర్ణయాలు ఇలా ప్రతి అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా పాలిటిక్స్ చేస్తుంది. ఇక ఏపీలో టీడీపీ, వైసీపీ, జనసేనకు స్ట్రాంగ్ సోషల్ మీడియా వింగ్స్ ఉండడంతో...వీటి మధ్య ఏ విషయమైన హోరాహోరీగా ఉంటుంది. ఏ విషయానైనా రాజకీయంగా ముడిపెడుతూ...లబ్దిపొందేందుకు రాజకీయ పార్టీలు సోషల్ మీడియా పాలిట్రిక్స్ చేస్తు?న్నాయని నిపుణులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు సోషల్ మీడియా ఎప్పుడో వేదికై పోయింది. ఏపీ రాజకీయాల్లో పొలిటికల్ కన్సల్టెంట్ల ప్రయేయం మొదలయ్యాక అధికారాన్ని చేరుకోడానికి, అధికారాన్ని నిలబెట్టుకోడానికి సోషల్ మీడియానే వేదికగా మారింది. ముసుగు ముఖాలతో సోషల్ మీడియాలో చేసే ప్రచారమే పార్టీలకు ఊపిరి పోస్తోంది. అన్ని పార్టీలు కొన్నేళ్లుగా ఇదే పంథాలో పయనిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ వేగంగా తేరుకున్నట్టు కనిపిస్తోంది. నెలన్నర లోపే వైసీపీ సోషల్ మీడియా ఖాతాలను ఆ పార్టీ యాక్టివేట్ చేసుకుంది. మొదట్లో కొన్నాళ్లు తాడేపల్లిలోని జగన్ నివాసం సమీపంలోని విల్లాల్లో ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకలాపాలను నిర్వహించారు. పోలీస్ కేసులు, సాంకేతిక కారణాలతో మరో ప్రాంతానికి తమ బృందాలను ఆ పార్టీ తరలించేసింది. అధికారానికి దూరమైన తర్వాత వైసీపీ అధ్యక్షుడు తరచూ బెంగుళూరు వెళ్లిపోతున్నా పార్టీ శ్రేణులకు, గతంతో పోలిస్తే వీలైనంత ఎక్కువగానే అందుబాటులో ఉంటున్నారు. మొదట్లో పార్టీ కార్యకర్తల ఆందోళనలు, నిరసన స్వరాలు వినిపించడంతో కార్యకర్తలతో కలవడానికి కూడా ఆ పార్టీ అధినేత విముఖత చూపించారు. పార్టీ శ్రేణుల్ని కలిసే కార్యక్రమాలకు స్వస్తి పలికారు. ?ఆ తర్వాత అందివచ్చిన అవకాశాలను వినియోగించుకుంటున్నారు. సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు, పోస్టులు పూర్తిగా నమ్మే ప్రసక్తి లేదంటున్నారు. రాజకీయ పార్టీల మద్దతుదారులు తమకు అవసరమైన కొద్ది సమాచారాన్ని మాత్రమే ట్రిమ్ చేసి వీడియోలు పోస్టు చేస్తుంటాయని అంటున్నారు. అయితే ఇటీవల కాలంలో సోషల్ మీడియా విస్తరించడంతో...ప్రజలను మభ్యపెట్టే అవకాశం లేకపోలేదంటున్నారు. అందుకే రాజకీయ పార్టీలు ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా రాజకీయాలు సార్ట్ చేశాయని, ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సోషల్ మీడియా పోస్టులు ఓట్లు రాలుస్తాయా? అంటే ఒకింత ప్రభావం చూపుతాయని అభిప్రాయపడుతున్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం




### ---జిల్లా ఇంచార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 10-జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా సర్వతోముఖఅభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నులు మరియు మంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా మంత్రులు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనములు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి లతో కలిసి సుదీర్ఘ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు వరదరాజుల రెడ్డి, కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మన బాధ్యతలను గుర్తించుకొని జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్ లో ఉందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు సమిష్టి కృషి చేయాలని మంత్రి తెలిపారు. సరైన సమయంలో రాష్ట్ర ప్రజలు సరైన నాయకున్ని ఎన్నుకొని కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని ఇచ్చారన్నారు. లేనిపక్షంలో వెండి లెటర్ పై ఉన్న రాష్ట్రం అధఃపాతాళానికి వెళ్లిపోయే ప్రమాదం జరిగేదన్నారు. దాదాపు లక్ష 32 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. అందుబాటులో ఉన్న వనరులతోనే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రివర్గం శక్తికి మించి పనిచేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగా అధికారులందరూ సహకరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆగిపోయిన 73 పథకాలను ఆరు వేల కోట్ల రూపాయలతో పునరుద్ధరించామన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రజావసరలకు ఉపయోగపడే పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని పరుగుపెట్టే దిశలో కమిట్మెంట్తో పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి పనిచేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి, ఇతర ధాన్యపు పంటలకు కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయడంతో పాటు 48 గంటలలో రైతులకు సంబంధిత మొత్తాలను అందజేస్తామన్నారు. రైస్ మిల్లు ట్రేడర్లతో సమావేశం నిర్వహించి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ చేసే రైతులకు సంబంధిత కంపెనీల ప్రతినిధులను పిలిపించి ఆయిల్ ఫామ్స్ సాగు దిగుబడి లాభాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. శాసన సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను ప్రత్యేక లేడ్జర్ బుక్ లో నమోదు చేసుకొని సాధ్యాసాధ్యాలపై శాసనసభ్యులకు తిరిగి వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, జవాబుదారీ తనంతో పని చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తూ 65 వేల ఎకరాలలో ఉన్న ఫ్రీ హోల్డ్ భూములపై ప్రత్యేక విచారణ చేపట్టాలన్నారు. ఆళ్లగడ్డ నంద్యాల, పట్టణాల్లో కేసి కెనాల్ ఆధీనంలో ఉన్న భూముల ఆక్రమణపై కమిటీ ఏర్పాటు చేసి పూర్తీ స్థాయిలో వివరించాలన్నారు.

## రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోండి

### జిల్లా ఇంచార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 10-రబీ సీజన్ లో సాగునీటి కాలువల కింద ఉన్న రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పనుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అభివృద్ధి సమావేశం అనంతరం జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు వరదరాజుల రెడ్డి, కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య,జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సాగునీటి కాలువల కింద రబీ సీజన్లో ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని రైతులకు సూచించారు. తెలుగు గంగ కింద 84 వేల ఎకరాలు, ఎస్సార్ బీసీ కింద లక్ష ఎకరాలు, కేసి కెనాల్ కింద 90 వేల ఎకరాలకు ఆరుతడి పంటలకు వారబంధీ పద్ధతిలో మార్చి 31 వరకు సాగునీటిని ఇచ్చేందుకు నీటిని విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. శ్రీశైలం జలాశయంలో కేవలం 27 టీఎంసీలు మాత్రమే నీరు నిల్వ ఉందని నీటి లభ్యతను బట్టి వరి పంటకు నీటిని విడుదల చేసే వివరాలను వెల్లడిస్తామని మంత్రి తెలిపారు. అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ మరమ్మత్తులకు మూడు కోట్ల ప్రతిపాదనలు గత ప్రభుత్వం విస్మరించి ప్రస్తుతం 34 కోట్లకు చేరిందన్నారు. వంద సంవత్సరాలు చరిత్ర ఉన్న కేసి కెనాల్ మరమ్మతులను నిర్లక్ష్యం చేశారన్నారు. గోరుకొల్లు రిజర్వాయర్ కుంగినప్పటికీ ఎలాంటి మరమత్తులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ కెసి కెనాలకు సంబంధించి స్థిరీకరించిన ఆయకట్టుకు నీటిని సరఫరా చేయాలంటే గుండ్రేవుల ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం అన్నారు. ఎమ్మెల్యేలు అందరూ మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తే కేసీ కెనాల్ కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు.

## నాగబాబుకు మంత్రి పదవి

విజయవాడ, డిసెంబర్ 10,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఏపీ కేబినెట్ లో చోటు దక్కనుందని సమాచారం. నాగబాబును మంత్రివర్గంలోని తీసుకోనున్నట్లు ప్రచారం జరుగు తోంది. కూటమి పార్టీల పొత్తుల్లో భాగంగా జనసేనకు 4 మంత్రి పదవులు కేటాయించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు కు మంత్రి పదవి దక్కను న్నట్లు సమాచారం. ఆయనకు కేబినెట్లో చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక నిర్ణయం వెలువడనున్నట్లు సమాచారం. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగబాబు... పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తారు. ఇటీవల ఎన్నికల్లో నాగబాబు ఎంపీగా పోటీ చేయాలని భావించినా పొత్తుల్లో పోటీ సాధ్యపడలేదు. దీంతో ఆయనను రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. ఏపీలో మూడు రాజ్యసభ సీట్లు ఖాళీ అవ్వగా...జనసేన నుంచి నాగబాబు పేరు వినిపించింది. అయితే నాగబాబు రాజ్యసభకు వెళ్లేందుకు సిద్ధంగా లేకపోవడంతో...ఆయనకు మంత్రి పదవి కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపీలో అసెంబ్లీ స్థానాలను అనుసరించి 25 మందిని మంత్రులుగా నియమించవచ్చు. ప్రస్తుత కేబినెట్ లో 24 మంది మంత్రులు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచిన జనసేన మూడు మంత్రి పదవులు తీసుకుంది. ఆ పార్టీ నుంచి పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ మంత్రులుగా ఉన్నారు. పొత్తుల్లో భాగంగా జనసేనకు 4, బీజేపీకి ఒక మంత్రి పదవి కేటాయించారు. మిగిలిన ఒక్క మంత్రి పదవిని తాజాగా జనసేన నుంచి ఖరారు చేశారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నాగబాబును కేబినెట్ లోకి తీసుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు గానూ బీజేపీ నుంచి ఒకరిని, టీడీపీ నుంచి ఇద్దర్ని ఎంపిక చేయాలని కూటమి పార్టీలు నిర్ణయించాయి. బీజేపీ తమ రాజ్యసభ అభ్యర్థిగా ఆర్. కృష్ణయ్య పేరును ఖరారు చేసిది. టీడీపీ బీద మస్తాన్‌రావు, సానా సతీష్ పేర్లు ఖరారు చేసింది. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు ఇటీవల తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.



## నంద్యాల లోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టండి

### జిల్లా ఇంచార్జ్ మంత్రికి సిపిఐ నాయకులు వినతి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 10- నంద్యాల పట్టణం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అలాగే నంద్యాల జిల్లాలోని నీటి ప్రాజెక్టులను, చెరువుల పనులను పరిశీలించి నిధులను వెంటనే విడుదల చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిశీలించాలని, నంద్యాల జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాలకు సాగునీరు, త్రాగునీరు సరఫరా అవుతున్నా జిల్లాలో ఏమాత్రం ఉపయోగం లేకుండా పోతుందని వాపోయారు. జిల్లా అధికారులు వాటిని పరిశీలించి నిధులను విడుదల చేసి పనులు పూర్తి చేసి జిల్లా ప్రజలకు నీటి వినియోగం ఉపయోగపడేలా ఉండాలని, అలాగే తమ డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని సిపిఐ నంద్యాల జిల్లా సమితి ద్వారా విన్నవించు కున్నారు. ఈ. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎస్.సుంకయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు. డి. శ్రీనివాసులు. బాలకృష్ణ. రైతు సంఘం నాయకులు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.




## మరొక రోజు విద్యుత్ అంతరాయం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 10 బుధవారం 11.12.24 డోన్ టౌన్ సబ్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం మరియు ఎల్ బండ ఫీడర్ల కింద 11 కెవి లైన్ షిఫ్టింగ్ కారణంగా అబ్బిరెడ్డిపల్లె,బొంతి రాళ్ల, వెంకటాపురం, గుమ్మకొండ, ఉడుములపాడు గ్రామాలకు ఇచ్చే ప్రిఫెస్ కరెంటు తెల్లవారుజామున 5 గంటల నుంచి 2 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే మధ్యా హ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు కరెంటు ఉండదని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు.



# కాగితాల్లోనే మద్యం ధరలు తగ్గింపు

ఒంగోలు, డిసెంబర్ 10, ఏపీలో కొన్ని బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి పది రోజులు గడుస్తున్నా దుకాణాల్లో మాత్రం అమల్లోకి రావడం లేదు. పాత స్టాక్ పూర్తయ్యే వరకు అని మెలిక పెట్టడంతో మరికొన్ని వారాల పాటు ధరలు తగ్గే అవకాశం కనిపించడం లేదు.ఆంధ్రప్రదేశ్ మద్యం ధరల తగ్గింపు ప్రకటనలో మతలబు కనిపిస్తోంది. మూడు ప్రధాన బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ కొద్ది రోజుల క్రితం ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మద్యం ధరల్ని సవరించిన ప్రతి సందర్భంలో ధరల తగ్గింపు తక్షణం అమల్లోకి వస్తుందని ప్రకటించేది. అయితే ఇటీవల ఎక్సైజ్ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పాత స్టాక్ అమ్మకాలు పూర్తైన తర్వాత తగ్గింపు అమల్లోకి వస్తుందని డిస్టిలరీలకు అనుకూలంగా మెలిక పెట్టింది. దీంతో మద్యం బాదుడు కొనసాగుతోంది. వైసీపీ హయంలో ఉన్న ధరలే ఇంకా కొనసాగుతున్నాయితెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా డిమాండ్ ఉన్న మద్యం బ్రాండ్లలో కొన్ని బ్రాండ్లు తమ ధరల్ని తగ్గించుకున్నాయి. ఇందులో ప్రముఖ సినీనటుడి పేరుతో చలామణీలో ఉన్న బ్రాండ్ కూడా ఉంది. గత ఐదేళ్లలో ఏపీలో అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరల్లో 100 నుంచి 150శాతం పెరుగుదల నమోదైంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మద్యం అమ్మకాలు, ధరల దోపిడీపై టీడీపీ, జనసేన, బీజేపీలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించాయి.తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని టీడీపీ, జనసేనలు ఎన్నికల్లో విస్తృతం ప్రచారం చేశాయి. ఈ క్రమంలో సినీ నటుడి బ్రాండ్‌గా ప్రచారంలో ఉన్న ఓ మద్యం కంపెనీ ధరల్ని తగ్గించుకుంటున్నట్టు ఎక్సైజ్ శాఖకు ప్రతిపాదనలు చేయడంలో వెంటనే అమోదించడం జరిగిపోయింది. అయితే ఆ ధరలు తగ్గింపు మాత్రం జనానికి చేరలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని వారాలకు సరిపోయే నిల్వలు ఏపీబీసీఎల్ గోదాముల్లో ఉంది.దుకాణాల్లో ఉన్న స్టాక్ కూడా ధరలు తగ్గించి పది రోజులైనా తరిగిపోవడం లేదు. ప్రస్తుతం విక్రయిస్తున్న బాటిళ్లపై 2024 సెప్టెంబర్‌లో తయారైనట్టు లేబుల్స్ ఉన్నాయి. ఈ లెక్కలో నవంబర్ చివరి వారంలో ఎక్సైజ్ ఉత్తర్వులు జారీ అయ్యే వరకు డిస్టిలరీల్లో మద్యం ఉత్పత్తి జరిగి ఉంటుంది. అవన్నీ పూర్తిగా అమ్మే వరకు జనం పాత ధరలకే మద్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండొచ్చని అంచనదక్షిణాది రాష్ట్రాల్లో మద్యం విక్రయాలతో ఖజానా నింపుకోవచ్చని వైసీపీ హయంలో రుజువైంది. ఏపీలో మద్యం ధరలు గణనీయంగా పెంచడం ద్వారా రెవిన్యూ పెంచుకోవడంతో ఆ తర్వాత తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లో కూడా మద్యం ధరలు పెరిగాయి. అయితే తమిళనాడులో మాత్రమే ఏపీతో పోలిస్తే కొద్దిగా ధరలు అధికంగా ఉన్నా కర్ణాటక, తెలంగాణల్లో ధరలు తక్కువే.ఐదేళ్లుగా చుక్కలనంటుతున్న మద్యం ధరలతో ఖజానాకు భారీగా ఆదాయం వస్తున్న ప్రజల జేబులకు మాత్రం భారీగా చిల్లు పడుతోంది. 2019 జూన్ ధరలతో పోలిస్తే 2024 జూన్‌కు మద్యం ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. ఏపీలో అక్టోబర్ 16నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో వేలంలో దక్కించుకున్న వారి ఆధ్వర్యంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో కొత్తగా రూ.99 బ్రాండ్‌ను తీసుకొచ్చిన మిగిలిన బ్రాండ్ల ధరలను మాత్రమే పాత ధరలనే కొనసాగించింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జనం జగన్ బాటలోనే చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోందని గొణుక్కుంటూ మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మద్యం ధరలపై ఇప్పటికే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నివేదిక రావడానికి ముందే ధరలు తగ్గుముఖం పట్టడం చర్చనీయాంశంగా మారింది. .రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గించడానికి మూడు పాపులర్ కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రముఖ సంస్థల ప్రతిపాదనలకు ఎక్సైజ్ శాఖ వాటి ఆమోదం తెలిపింది. తగ్గించిన ధరలను అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ప్రస్తుతం దుకాణాల్లో పాత ఎమ్మార్పీలతో ఉన్న బాటిళ్లను ఆ ధరలకే విక్రయిస్తారు. కొత్తగా వచ్చే స్టాకును తగ్గించిన ధరలతో అమ్ముతారు. ఏపీలో గత ఐదేళ్లలో ప్రముఖ బ్రాండ్ల విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. తాజాగా అన్ని బ్రాండ్లను విక్రయించుకోడానికి అనుమతిస్తున్నారుధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. 2019 జూన్ నాటికి మాన్షన్ హౌస్ 760 ఎంఎల్ బాటిల్ రూ.430 ఉండేది. వన్ లీటర్ బాటిల్ రూ.490కు విక్రయించేవారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు దాటింది. మద్యం ధరల తగ్గింపు మాటటుంచితే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వ ఆదాయం కూడా కోల్పోయిందనే విమర్శలు ఉన్నాయి. మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. అందుకు అనుగుణంగా కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్లు రేట్లు తగ్గించుకుంటున్నాయి. మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి.హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారుమద్యం ఉత్పత్తి సంస్థలు నేరుగా విక్రయించే అవకాశం లేకపోవడంతో తమ మద్యాన్ని ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్‌కు సరఫరా చేస్తుంటాయి. మద్యం గరిష్ట ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. డిస్టిలరీలు ప్రభుత్వానికి సరఫరా చేసే ధరను బేసిక్ ధరగా పరిగణిస్తారు. ఈ ధరపై ఎక్సైజ్ డ్యూటీ విధిస్తారు. ఆ మొత్తానికి స్పెషల్ మార్జిన్, హోల్‌సేల్ ట్రేడ్ మార్జిన్ విధిస్తారు. ఈ పన్నులన్నీ విధించిన తర్వాత వచ్చేదానిపై వ్యాట్ వసూలు చేస్తారు. ఈ మొత్తం ధరపై 20 శాతం రిటైలర్ మార్జిన్ విధిస్తారు. ఈ మొత్తంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ వేస్తారు. పన్నులన్నీ కలిపిన తర్వాత కొనుగోలుదారుడికి అందించే ధరను ఎమ్మార్పీగా ముద్రిస్తారు.మద్యం ఉత్పాదక ధరతో పోలిస్తే ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్నులే అధికంగా ఉంటున్నాయి. వైసీపీ హయంలో రకరకాల పేర్లతో మద్యం ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నాలు జరిగాయి. మద్యం బేసిక్ ధర ఆధారంగా అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ విధిస్తారు. ఇలా వసూలు చేసే పన్ను ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్‌పై 137 శాతం నుంచి 226 శాతం వరకు ఉంటుంది. కొన్ని బ్రాండ్లపై ఉత్పాదక వ్యయం కంటే అధికంగా పన్నులు చెల్లిస్తున్నారు.

## టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు పై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్

రామచంద్రాపురం,40 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న యనమల రామకృష్ణుడు ఏనాడైనా బీసీల గురించి మాట్లాడారా? బీసీల సమస్యలపై పోరాడారా పై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. కాకినాడ సెజ్ లో బీసీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రితో కూర్చొని మాట్లాడొచ్చు కదా ? యనమల కులాల పేర్లు పెట్టి బహిరంగ లేఖ రాయడం ఎంతవరకు సబబు ? యనమల తనకు పదవి రాలేదని ఇలా లేఖ రాశారని భావిస్తున్నాను. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అత్యధిక సంఖ్యలో కాపులు, శెట్టిబలిజలు ఉన్నారు.. ఈ వర్గాలకు మంత్రి పదవి కోరుకోవడం సమంజసం. ఇప్పటివరకు శెట్టిబలిజలకు సరైన పదవి రాకపోవటానికి యనమలే కారణమని భావించాల్సి ఉంటుంది. తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి ఇప్పుడు అధికారంలో ఉండి ఇలా బహిరంగ లేఖ రాయడం ఏమాత్రం సరికాదు. టిడిపిలో యనమల క్రమశిక్షణ గీత దాటారా లేదా అన్నది మా అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మా యువనేత లోకేష్ బాబు చూసుకుంటారు. బీసీలకు ఏ అన్యాయం జరిగిందో ఏ వ్యక్తులు ద్వారా జరిగిందో వివరంగా యనమల సమాధానం చెప్పాలి. ఏ వ్యక్తులు అన్యాయం చేస్తే ఆ వ్యక్తులు పేర్లు చెప్పాలి గాని ఆ పేర్లు చివర ఆ కులాలను చేర్చి వారి మనోభావాలు దెబ్బతీయకూడదు. వ్యక్తి చేస్తే ఆ కులానికి ఏమి సంబంధం సమాధానం చెప్పాలి. వారి కోసం పోరాటానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. .

## ఊడిమూడి పంట కాలవలో కారు ప్రమాదం..

### ముగ్గురు గల్లంతు

పి గన్నవరం, , డిసెంబర్ 10:ఉడిముడి శివారు చింతవారిపేట సమీపంలో మంగళవారం తెల్లవారు జామున మూడు గంటలకు కారు ప్రధాన పంట కాలువ లోకి దూసుకెళ్లింది. తన భార్య ఉమా, పెద్ద కుమారుడు మనోజ్(9)రెండు కుమారుడు రిషి( 7) గల్లంతు అయ్యారని విజయ కుమార్ వెల్లడించారు. వారంతా సి విశాఖపట్నం నుండి పి.గన్నవరం మండలం, పోతవరం సొంత గ్రామానికి చేరుకునే క్రమంలో కారులో వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. రావులపాలెం మండలం ఈతకోట వద్ద భార్య డ్రైవింగ్ తీసుకుందని విజయ్ కుమార్ తెలిపారు. పెద్ద కుమారుడు మనోజ్, కారునుండి గట్టుకి చేరుకోకపోవడంతో ఒడ్డుకు వచ్చిన భార్య, చిన్న కుమారుడు, మనోజ్ ను రక్షించే సమయంలో మళ్లీ కాలువలో వెళ్ళ గా ముగ్గురు గల్లంతయ్యారని భర్త తెలిపాడు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై శివకృష్ణ బృందం చేరుకుని విచారణ చెపట్టింది.

## జిందాల్ వేస్ట్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన మంత్రి నారాయణ

### కాకినాడ, నెల్లూరులో త్వరలో ప్లాంట్ ల ఏర్పాటు

పలనాడు,జిందాల్ వేస్ట్ పవర్ ప్లాంట్ ను మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు,స్వఛ్చాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ పట్టాభి పరిశీలించారు. ప్లాంట్ పనితీరు, ప్లాంట్ కు వస్తున్న వేస్టు తదితర అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్రనారు.ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ 16 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామార్ధ్యంతో జిందాల్ ప్లాంట్ నిర్మాణం చేశారు. వేస్ట్ నుండి విద్యుత్ తయారు చేసే ప్లాంట్ తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. వేస్ట్ ఎక్కడిక్కడ పేరుకుపోకుండా చేయవచ్చని అన్నారు.స్వఛ్చాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ పట్టాభి మాట్లాడుతూ ప్లాంట్ ఏర్పాటు లో చంద్రబాబు, నారాయణ కృషి ఎంతో ఉంది. విదేశాల్లో ఉన్న సాంకేతికను పరిశీలించిన తర్వాత నారాయణ ఈ ప్లాంట్ నిర్మాణం చేయించారు. చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ ప్లాంట్ నిర్వహిస్తున్నారు. ప్రతి జిల్లాలో ఇటువంటి ప్లాంట్ ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఉన్నాం. గత ప్రభుత్వం 85 వేల టన్నుల చెత్తను మన నెత్తిన వేసి వెళ్ళింది. ఏపిని ఘన వ్యర్థాల ట్రిట్ మెంట్ లో ఒక మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014బి19 మధ్య చాలా స్టడీ చేసిన తర్వాత వేస్ట్ తో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. వైసిపి చెత్త ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లను వదిలేసింది. ఏడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ నుండి చెత్తను ఈ ప్లాంట్ కు తరలిస్తున్నారు. 6890 మెట్రిక్ టన్నుల చెత్తలో 2500 టన్నుల చెత్తను రెండు ప్లాంట్స్ ద్వారా విద్యుత్ గా మారుస్తున్నారు. కాకినాడ, నెల్లూరులో త్వరలో ప్లాంట్ లు ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం ఒక్క ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయలేదు. చెత్త పన్ను వేయడం తప్ప చెత్తను ఎలా ట్రిట్ చేయాలన్నది గత ప్రభుత్వానికి తెలియదు. చెత్త పన్ను తీసేశాం... చట్ట సవరణ చేసి మరీ చెత్త పన్ను తొలగించాం. అమృత్ పథకానికి గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పథకం కింద ఇచ్చే నిధులు ఉపయోగించలేకపోయాం. టన్ను చెత్తను ట్రీట్ చేయాలంటే 500 నుండి 750 రూపాయల ఖర్చవుతుంది. ఆ ఖర్చు తగ్గించాలంటే చెత్త తరలించడమే మార్గమని అన్నారు.

## పెద రాయుడు ఇంట్లోనే పెద్ద పంచాయితీ



తిరుపతి, డిసెంబర్ 10,సినీ యాక్టర్ మంచు మోహన్ బాబు కుటుంబంలో హైడ్రామా కొనసాగుతుంది. కుటుంబంలో విభేదాలు తలెత్తాయని నిన్నటి నుంచి వార్తలు వస్తున్నాయి. మశిక్షణకు పెట్టింది పేరు, సమయపాలనకు మారు పేరు, గౌరవమర్యాదలకు ఇంటి పేరు అని చెప్పుకునే యాక్షన్ కింగ్ మంచు భక్తవత్సల నాయుడు.. అదేనండి మంచు మోహన్ బాబు కుటుంబంలోని విభేదాలు ఒక్కసారి బ్లాస్ట్ అయ్యాయి. తెలుగు ఇండస్ట్రీలో చాలా క్రమశిక్షణతో కూడుకున్న ఫ్యామిలీ అని మంచు కుటుంబానికి ఇన్ని రోజులు ఒకింత మంచి పేరే ఉండేది. అందుకు కారణం మోహన్ బాబు డిసిప్లేన్ అని చెప్తుంటారు. ఆయన పెంపకంలో పెరిగిన పిల్లలు కూడా అంతే డిసిప్లేన్‌గా ఉంటారని అందరూ అనుకుంటారు. ఇన్నాళ్లూ అలాగే ఉన్నారు కూడా.మంచు మోహన్ బాబుకు.. మంచు విష్ణు, మంచు లక్ష్మీ ప్రసన్న, మంచు మనోజ్.. ముగ్గురు పిల్లలు అని అందరికీ తెలిసిన విషయమే. ముగ్గురికీ పెళ్లిళ్లయి.. అందరికీ పిల్లలు కూడా ఉన్నారు. అందులో మనోజ్‌కు మొదటి భార్యతో విడాకులై.. భూమ అఖిల ప్రియ సోదరి మౌనికను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు వాళ్లకు కూడా ఓ పాప జన్మించింది. అది వేరే విషయం అనుకోండి. అయితే.. గత కొంత కాలంగా మంచు వారి ఫ్యామిలో గొడవలు జరుగుతున్నట్టు లీకులు వస్తున్నాయి. ఆ మధ్య మనోజ్ ఇంటికి వచ్చి విష్ణు దాడి చేశాడంటూ ఓ వీడియో విడుదల చేసి.. మళ్లీ అదంతా ఉత్తుత్తిదే.. ప్రాంక్.. రియాల్టీ షో అని ఏదేదో చెప్పి బయటికి రాకుండా బాగానే కవర్ చేశారు. కట్ చేస్తే.. ఎన్నాళ్ల నుంచి రగులుతుందో కానీ.. మంచువారి విభేదాలు బయటపడ్డాయి. కేవలం బయటపడటమే కాదు.. పోలీస్ స్టేషన్ వరకూ వెళ్లింది వాళ్ల పంచాయితీ.మంచు మనోజ్ పై మోహన్ బాబు మనుషులు దాడి చేశారని డయల్ 100 నెంబర్ కు ఫోన్ కాల్ వచ్చింది. అదే సమయంలో మోహన్ బాబు ఇంటి నుంచి కూడా పోలీసులకు కాల్ వచ్చిందంటున్నారు. అయితే మంచు ఫ్యామిలీలో జరుగుతున్న ఈ పరిణామాలు ఆ కుటుంబాన్ని వీధికెక్కించాయి. మంచు మనోజ్ గాయపడి నిన్న ఆసుపత్రిలో చికిత్స కూడా చేయించుకున్నారు. వైద్యుల నివేదికలో మంచు మనోజ్ కు స్వల్ప గాయాలయ్యాయని కూడా తెలిసింది. పోలీసులు మాత్రం ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు కానీ ఆఫ్ ది రికార్డుగా వారు చెబుతన్నారు. మంచు మోహన్ బాబు ఇంట్లో గొడవలు ఆస్తికి సంబంధించినవేనన్న ప్రచారం జరుగుతుంది. తిరుపతిలోని విద్యాలయానికి సంబంధించిన ఆస్తుల వివాదమే గొడవలకు కారణమని చెబుతున్నారు. మోహన్ బాబు తన ఆస్తులను పంచి పెట్టినప్పటికీ తిరుపతిలో ఉన్న ఆయన యూనివర్సిటీకి సంబంధించిన పంపకాలు జరగలేదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే మనోజ్ కు, మోహన్ బాబు మనుషులకు మధ్య గొడవలు జరిగినట్లు పెద్దయెత్తున నిన్నంతా ప్రచారం జరిగింది. కానీ మోహన్ బాబు టీం మాత్రం నిన్న ఈ మంచు కుటుంబంలో ఎలాంటి విభేదాలు లేవని, ఇంట్లో గొడవలు ఏమీ జరగలేదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఆ ప్రచారాన్ని నమ్మవద్దని, తప్పుడు వార్తలు ప్రచురించవద్దంటూ కోరింది. అయితే జరుగుతున్న పరిణామాలు మాత్రం జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంట్లో మాత్రం ఏదో గొడవ జరిగిందని మాత్రం అర్ధమవుతుంది. . మనోజ్ మాత్రం తన భార్యను తీసుకుని.. ఆస్పత్రికి కుంటుతూ వెళ్లి.. మీడియాకు ఫుల్ కవరేజ్ ఇచ్చాడు. దీంతో.. మంచు ఫ్యామిలీ ఏదో మతలబు జరుగుతోందని అందరూ కళ్లు పెద్దవి చేసుకుని వాళ్లింటిపై గట్టిగా ఫోకస్ పెట్టారు. పోలీసులకు మనోజ్ కంప్లైంట్ ఇవ్వటం.. ఆ వెంటనే మనోజ్ మీద మోహన్ బాబు ఫిర్యాదు చేయటంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చేసింది. ఆస్తి విషయంలోనే వీళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయని స్పష్టమైపోయింది. ముందుగా మనోజ్ పోలీసులు ఫిర్యాదు చేశాడు. తన మీద కొంతమంది గుర్తుతెలియను దుండగులు దాడి చేశారని.. వాళ్లెవరో చూద్దామంటే.. పారిపోయారని.. ఎవరో దర్యాప్తు చేయాలంటూ కంప్లైంట్ చేశారు. ఆ వెంటనే.. తన కొడుకూ కోడలు (మనోజ్, మౌనిక) నుంచి తన ప్రాణానికి, తన ఆస్తులకు భద్రత లేదని.. రక్షణ కల్పించాలంటూ పోలీసులకు మోహన్ బాబు విజ్ఞప్తి చేస్తూ.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. మనోజ్, మౌనిక.. అసాంఘీక శక్తులతో కలిసి తనపై దాడికి ప్రయత్నిస్తున్నారంటూ పోలీసులకు మొరపెట్టుకున్నారు. చాలా పెద్ద లేఖను జత చేయటం గమనార్హం.మంచు మనోజ్ గాయాలు పాలు కావడంతో పాటు ఈరోజు తిరిగి 30 మంది బౌన్సర్లు అక్కడకు చేరుకుంటుండటం కూడా ఈ ప్రచారానికి మరింత ఊతమిస్తుంది. చాలా రోజులుగా అతిపెద్ద బడ్జెట్‌తో మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్.. “కన్నప్ప”ను భారీ తారాగణంతో తెరకెక్కిస్తున్నారు. అతిభారీగా ఖర్చుపెడుతున్న ఈ సినిమా నుంచి ఆ మధ్య శివయ్యా.. అంటూ ఓ టీజర్ కూడా వదిలారు. మరి.. ఉన్న ఆస్తినంతా పణంగా పెట్టి ఈ సినిమా తీస్తున్నాడని అన్న మీద తమ్ముడు ఏమైనా గుర్రుగా ఉన్నాడా.. లేదా రెండో పెళ్లి చేసుకుని తనకు తలవంపులు తీసుకొచ్చాడని చిన్న కొడుకును తండ్రి దూరం పెట్టాడా..? ఇంతకూ అంతా మంచివాళ్లే ఉంటే ఈ మంచు ఫ్యామిలీకి ఎక్కడ చెడింది. మరి ఈ కుటుంబంలో విధేయతతో ఉండే కన్నప్ప ఎవరు.. వెన్నెంటే ఉంటూ కరెక్ట్ టైం చూసి వెన్నుపోటు పొడితే కట్టప్ప ఎవరన్నది తెలియాలంటే.. స్టే ట్యూన్డ్ టూ మంచు వారి ఇంట్లో రగులుతున్న కుంపటి.

## నేవీలో చేరిన యుద్ధ నౌక తుషిల్

విశాఖపట్నం రష్యాలో తయారైన అధునాతన గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తుషీల్ భారత నేవీ అమ్ములపొదిలోకి చేరింది. సోమవారం రష్యాలోని కాలినిన్ గ్రాడ్ నగరం వేదికగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఈ ఫ్రిగేట్ను భారత చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠికి లాంఛనంగా అప్పగించారు. భారత్లో ముంబై కేంద్రంగా పనిచేసే భారత నౌకాదళం పశ్చిమ విభాగానికి ఈ ఫ్రిగేట్ను అందిస్తారు. ఇది హిందూ మహాసముద్ర జలాల్లో మోహరించనున్నారు.చైనా ఆర్మీ దూకుడుకు కళ్లెం వేసేందుకుగానూ ఐఎన్ఎస్ తుషీల్ ను హిందూ మహాసముద్ర జలాల్లో మోహరించనున్నారు.నాలుగు స్టెల్త్ ఫ్రిగేట్ల నిర్మాణం కోసం 21వేల కోట్లతో 2016లో రష్యాతో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది.భారత్–రష్యాల మధ్యనున్న బలమైన సంబంధాలకు రక్షణ రంగ సహకారమే ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

## సంగీత ప్రపంచానికి మకుటం లేని మహారాణి ఎమ్మెస్ సుబ్బులక్ష్మి



### -నేడు ఆమె వర్ధంతి


( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) ఎం.ఎస్.సుబ్బులక్ష్మి లేదా ఎం.ఎస్.గా పేరుగాంచిన మదురై షణ్ముఖవడివు సుబ్బులక్ష్మి కర్ణాటక సంగీత విద్వాంసురాలు, గాయని , నటి ఈమె భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని పొందిన మొట్టమొదటి సంగీత కళాకారిణి, ఆసియా నోబెల్ ప్రైజ్‌గా పరిగణించే రామన్ మెగసెసే పురస్కారం పొందిన తొలి భారతీయ సంగీత కళాకారిణి. సంగీత ప్రపంచానికి మకుటం లేని మహారాణిగా ఎన్నో అవార్డులను ఎంఎస్ సుబ్బులక్ష్మి సొంతం చేసుకున్నారు. టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసురాలిగా కూడా ఆమె సేవలందించారు. తెలుగు నేలపై ప్రముఖంగా వినిపించే వేంకటేశ్వర సుప్రభాతం పాడింది కూడా ఆమే.కర్ణాటక సంగీత విద్వాంసురాలు మదురై షణ్ముఖవడివు సుబ్బులక్ష్మి సెప్టెంబరు 16, 1916న తమిళనాడులోని మదురైలో జన్మించారు. తల్లిదండ్రులు సుబ్రహ్మణ్య అయ్యర్, షణ్ముఖవడివేర్. ఆమె నానమ్మ అక్కమ్మాళ్ వయొలిన్ విద్వాంసురాలు.చాలా చిన్నవయసులోనే సుబ్బులక్ష్మి సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ వద్ద కర్ణాటక సంగీతాన్ని, పండిట్ నారాయణరావ్ వ్యాస్ శిక్షణలో హిందుస్థానీ సంగీతాన్ని సాధన చేశారు.భారతరత్న పురస్కారాన్ని పొందిన తొలి సంగీత విద్వాంసురాలు సుబ్బులక్ష్మి. అంతేకాదు, ఆసియా నోబెల్ బహుమతిగా చెప్పుకునే రామన్ మెగసేసే అవార్డు పొందిన తొలి భారతీయ సంగీత విద్వాంసురాలు కూడా.17 సంవత్సరాలకే సొంతంగా ప్రదర్శనలిచ్చే స్థాయికి ఎదిగారు సుబ్బులక్ష్మి. భారత దేశ సాంస్కృతిక రాయబారిగా లండన్, న్యూయార్క్, కెనడా వంటి దేశాల్లో కూడా సంగీత ప్రదర్శనలిచ్చారు.1927లో తన 11ఏళ్ల వయసులో సుబ్బులక్ష్మి తిరుచిరాపల్లిలో తొలి ప్రదర్శన ఇచ్చారు. దీన్ని తిరుచిరాపల్లికి చెందిన కాంగ్రెస్ నేత నటేశ అయ్యర్ ఏర్పాటు చేశారు. 1936లో సుబ్బులక్ష్మి మద్రాసుకు చేరారు. 1938లో సేవాసదన్ అనే సినిమా ద్వారా వెండితెరపై అరంగేట్రం చేశారు.

## 13వ తేదీ శుక్రవారం సూర్య దేవాలయంలో హనుమత్ వ్రతం..



విభారే న్యూస్ డిసెంబర్ 10 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో హనుమాన్ వ్రతమునుమార్గశీర్షే త్రయోదశ్యాం ? శుక్లాయాం జనకాత్మజా ।దృష్ట్వా దేవీ జగన్మాతా ? మహావీరేణ ధీమతా ॥మార్గశిర శుద్ధ త్రయోదశి 13/12/2024 శుక్రవారం హనుమత్ వ్రతంఆంజనేయ స్వామి భక్తికి ప్రతీకగా,ఆత్మవిశ్వాసం పెంచి అపజయాలు తొలగించి విజయాలు చేకూర్చే శక్తి.భోగాన్ని, మోక్షాన్ని ఇచ్చే కల్ప వృక్షం హనుమంతుడు.భక్త సులభుడైన హనుమంతుని అనుగ్రహం పొందటానికి దివ్యమైన మార్గం హనుమత్ వ్రతం ఆచరించడం.దుష్టశక్తుల నుండి శక్తిని తగ్గిస్తుంది, వాటి ప్రభావాన్ని తగ్గిస్తుంది. స్థలం, ప్రాంతం చుట్టూ సానుకూలతను పెంచుతుంది. అపారమైన బలం మరియు శారీరక శక్తితో ప్రజలను ఆశీర్వదిస్తాడు. హనుమాన్ చాలీసా లేదా హనుమనాష్టకం క్రమం తప్పకుండా పారాయణం చేయడం వల్ల శ్రేయస్సు, మంచి ఆరోగ్యం, అదృష్టం లభిస్తుంది.ఈ విధంగా పదమూడుసంవత్సరాలు వరుసగా ఈ హనుమత్ వ్రతం ఆచరించిన వారికి హనుమంతుని సంపూర్ణ అనుగ్రహం కలుగుతుంది అని శాస్త్రవచనం. విశేషించి ఈ హనుమత్ వ్రతం నాడు స్వామికి అత్యంత ప్రీతికరమైన అప్పాలు, తమలపాకులు, సింధూరంతో పూజలు చేయుట వలన స్వామి కృప కలిగి ఆరోగ్యము, విజయము,మృత్యుభయ విముక్తి కలుగును. 13/12/2024 శుక్రవారం ఉదయం 09:30 గంటలకు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం లో కార్యసిద్ధి ఆంజనేయ స్వామి హనుమద్ వ్రతం అత్యంత వైభవంగా జరుగును.హనుమద్ వ్రతం 300/-హనుమద్ వ్రత సంకల్పం 116/-హనుమత్ హోమం 2500/-హోమ సంకల్పం 116/-వడమాల/అప్పాలు 500/ -సంప్రదించవలసిన నెం:- అశోక్కుమారాచార్యులు: 9032577369.. దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## 14వ తేదీ శనివారం దత్త జయంతి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు..



విభారే న్యూస్ డిసెంబర్ 10 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో దత్తుని గుడిలో మార్గశిర శుద్ధ పౌర్ణమి అనగా 14 -12- 2024,శనివారం దత్త జయంతి సందర్భంగా విశేషంగా అర్చనలు, తైలాభిషేకాలు జరుగనున్నాయి.కావున భక్తులు విశేషంగా పౌర్ణమి రోజున గురుని పూజించి "గురు బలం"తో పాటు దత్తాత్రేయుని కృపకు పాత్రులగుదురు గాక దత్తునికి పాయసాన్నం ఇష్టం కావున ప్రత్యేక కౌంటర్లో లభించే పదార్థములు స్వామివారికి సమర్పించి ధన్యులగుదురు గాకగోపూజ-516 దత్త ఫలం-100 దత్త తైలాభిషేకం-200 దత్త హోమం -3500 సంప్రదించవలసిన నెం- సురేష్ శర్మ-6361047528 ఫోన్ పే గూగుల్ పే నెంబర్-8896123777..

# 11, 12వ తేదీల్లో కలెక్టర్ల సమావేశం

- - విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 10- నేటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధ, గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది. సమావేశం మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టీకల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, నరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీయే, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.

## మాస పత్రికను ఆవిష్కరించి న డిఎస్పి శ్రీనివాసులు...







విభారే న్యూస్ డోన్ మా ప్రతి:-నవంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు కి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటమును ఎస్ రామకృష్ణారెడ్డి ఏఈ నాగరాజు అందజేశారు అదేవిధంగా రాష్ట్ర పౌరసరపాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు రాష్ట్ర పౌరసరపరళా శాఖ కమిషనర్ వీరప్పన్డియన్ఆధ్వర్యంలో ముద్రించిన మేలుకొలుపు మాసపత్రికను డిఎస్పి శ్రీనివాసులు చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగారామకృష్ణారెడ్డి నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకే ఆదర్శంగా డిఎస్పి శ్రీనివాసులు సేవలు పౌరులకు స్వచ్ఛందంగా రాజకీయ పార్టీలకు అతీతంగా కులాలకు మతాలకు అతీతంగా ఉత్తమ సేవలు అందించారని ఈయనకు తోడుగా డోన్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ పట్టణ సీనియర్ ఇన్స్పెక్టర్ శరత్ కుమార్ రెడ్డి మరియు పోలీసుల సహకారంతో జిల్లాకే ఆదర్శంగా సేవలు అందజేశారని ఈయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ పోలీసు అధికారిగా గుర్తించడం జరిగినదని తెలియజేశారు మానవ హక్కుల దినోత్సవ వారోత్సవములను ఏడు రోజులపాటు నిర్వహిస్తామని ఉత్తమ సేవలు అందించిన అధికారులను ప్రోత్సాహమెమొంట్లను అందజేస్తామని తెలియజేశారు

## ఎమ్మెల్యే బీవీ సహకారంతో 20 ఏళ్ల సమస్యకు పరిష్కారం..




- ప్రతి వార్డులో దూసుకుపోతున్న అభివృద్ధి పనులు...
సెంట్రల్ లైటింగ్ ద్వారా పట్టణం సుందరంగా తయారు...
- టీడీపీ పట్టణ నాయకులు బందే నవాజ్..

విభారే న్యూస్ ఎమ్మిగనూరు డిసెంబర్ 10..గత 20 ఏళ్ల నుండి గూడూరు బైపాస్ రోడ్డు డ్రైనేజీ సమస్య ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సమస్యకు పరిష్కారం జరిగిందని పట్టణ టీడీపి నాయకులు బందేనవాజ్ పేర్కొన్నారు.మంగళవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గూడూరు బైపాస్ రోడ్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బందే నవాజ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రతి వార్డులో ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతంగా దూసుకుపోతున్నాయని తెలిపారు.శివారు కాలనీలో రోడ్లు డ్రైనేజీలు, విధి దీపాలు,అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా పట్టణంలో సుందరంగా తీర్చిదిద్దేందుకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా విద్యుత్ కాంతులతో పట్టణం అంతా వెలుగులు నింపడం జరిగిందన్నారు. కర్నూల్ బైపాస్ రోడ్డు రహదారి రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాన రహదారులను నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులకు పట్టణ ప్రజలు సహకరించడం ఎంత సంతోషకరమన్నారు. ప్రస్తుతం కర్నూల్ బైపాస్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం జరుగుతున్నాయని త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ప్రజలకు అందుబాటులో వస్తుందన్నారు. ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధి ఒక్క బీవీ కుటుంబంతోనే సాధ్యమవుతుంది అన్నారు.

## జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలి

--- నంద్యాల జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు ఎపియుడబ్లుజె వినతిపత్రం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 10-జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థికశాఖ, నంద్యాల జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు ఎపియుడబ్లుజె నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాలకు విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఎపియుడబ్లుజె రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు బాబు, ఉస్మాన్ భాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబులు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న జర్నలిస్ట్ లకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని, ప్రెస్ క్లబ్ కోసం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ కు స్థలాన్ని కేటాయించాలని, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ కల్పించాలని, జర్నలిస్టుల మీద దాడులకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి,ఎన్ఎండి ఫరూక్ లు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




## ముగ్గురు దొంగలు అరెస్టు.

- 28 తులాల బంగారం రికవరీ.



విభారే న్యూస్ డిసెంబర్ 10 కర్నూలు జిల్లా ప్రతినిధి..జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు,కర్నూల్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్,ఎస్సై లు గోపీనాథ్,చంద్ర శేఖర్ లు 4 వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని పలు దొంగతనాల కేసులలో నిందితులుగా ఉన్న వంశీనాథ్,బాలు, హనుమంతు అను ముగ్గరు ముద్దాయిలు ను అరెస్టు చేసి వారి వద్ద నుండి 28 తులాల బంగారం ను స్వాదీనం చేసుకున్నారు.వీరిలో హనుమంతు అంతరాష్ట్ర దొంగ,ఇతని మీద కర్ణాటక రాష్ట్రం లో పలు పిఎస్ లలోని దొంగతనం కేసులలో అరెస్ట చేశారు.ముద్దాయిలు జల్సాలకు, జూదానికి,వ్యభిచారానికి అలవాటు పడి దొంగ తనాలు చేస్తున్నట్లు దర్యాప్తు లో తెలిసింది.ఇంటి యజమానులు, ఇంటికి తలుపులు వేసి వెళ్ళినప్పుడు విలువైన వస్తువులు బంగారు డబ్బు ఇంట్లో ఉంచరాదని,సిసి కెమెరాలు మరియు వాచ్ మెన్ లను ఏర్పాటు చేసుకోవాలని,లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఈ సంధర్బంగా కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ సూచించారు.పై ముద్దాయిలను పట్టుకోవడం, రికవరీ లో కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసు సిబ్బందికి కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ రివార్డులు అందజేశారు.

## వెల్దుర్తి మండలం లో ఆప్టా విస్తృత సభ్యత్వ నమోదు..



విభారే న్యూస్ డిసెంబర్ 10 కర్నూలు జిల్లా ప్రతినిధి..నేడు ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) సంఘం సభ్యత్వ నమోదు వెల్దుర్తి మండలం లో ఆప్టా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ అయిన మునగాల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలం లోనీ నాగలాపురం, అలుగుండు,వెల్దుర్తి లోని మెయిన్ స్కూల్, రామళ్లకోట వివిధ పాఠశాలలో ఉపాధ్యాయుల ను సభ్యులు గా చెయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆప్టా జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సేవా లాల్ నాయక్,కోశాధికారి వినోద్ కుమార్, మహబూబ్ బాషా,కోమరి కులై పాల్గొనడం జరిగింది.మండలము లోని ఉపాధ్యాయులు తమ యొక్క సమస్య లను ఆప్టా బృందానికి వివరించడం జరిగింది. వారు సమస్యల పరిష్కారం కొరకు సత్వరం కృషి చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది..

## మంగళవారంను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ దేవికి ప్రత్యేక పూజలు...



విభారే న్యూస్ డిసెంబర్ 10 ఎమ్మిగనూరు..స్థానిక ముగితి పేటలో ఉన్న శ్రీ జమ్ములమ్మ దేవి ఆలయం లో మంగళవారం దశమి ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త తట్టే బుడ్డప్ప వారి కుటుంబం చే అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రజలు విరివిగా పాల్గొని అమ్మవారి ని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**